- హమాస్ సొరంగాల్లోకి కృత్రిమ వరద!
- కేజీఎఫ్ హీరో యష్‌కు జోడీగా సాయిపల్లవి
- అఫ్గాన్ తాలిబన్ ప్రభుత్వానికి చైనా గుర్తింపు
- భారతపౌరుడికి పాక్ అత్యున్నత పురస్కారం
- శబరిమలకు 32 ప్రత్యేక రైళ్లు

- లోపలి పేజీల్లో..



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




**బుల్స్ దూకుడు**

69,000 దాటేసిన సెన్సెక్స్

20,850పైన ముగిసిన నిఫ్టీ

› 6


బుధవారం WEDNESDAY 6.12.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+8+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 10+8+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 181 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

బుధవారం, సూర్యోదయం: 6-33, సూర్యాస్తమయం: 5-41. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: నవమి రాత్రి 3-05 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి మర్నాడు ఉదయం 6-28 వరకు. వర్జ్యం: ఉదయం 11-41 నుంచి పగలు 1-29 వరకు. రాహుకాలం: పగలు 12-06 నుంచి పగలు 1-30 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 11-44 నుంచి పగలు 12-29 వరకు. అమృతకాలం: రాత్రి 10-25 నుంచి రాత్రి 12-12 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## మంచు శిఖరంపై మహిళాకేతనం

సియాచిన్‌లో తొలి మహిళా ఆర్మీ అధికారి విధులు

ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధభూమిలో బాధ్యతలు

చరిత్ర సృష్టించిన గీతికాకౌల్

› 5



## గ్రీన్‌కార్డ్ బ్యాక్‌లాగ్‌కు ఇక చెల్లు!

అమెరికా చట్టసభలో బిల్లు

ఆమోదం పొందితే

ఇండియన్ అమెరికన్లకు లబ్ధి

› 5

## ఉపాధి వీసా మరింత కఠినం

› 8

బ్రిటన్‌లో నిబంధనల సవరణ

వలసల్ని అడ్డుకోవడమే లక్ష్యం

సునాక్ ప్రభుత్వ నిర్ణయంతో భారతీయులపై తీవ్ర ప్రభావం



## నేటినుంచి యూజీసీ నెట్

› 3

మూడు రోజులపాటు పరీక్ష

సీబీటీ పద్ధతిలో నిర్వహణ

ఆన్‌లైన్‌లో అడ్మిట్ కార్డులు



## తెలంగాణలో లాకప్‌డెత్ జీరో

కస్టడీ మరణాల్లో దేశంలోనే గుజరాత్ టాప్

తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్

ఎన్సీఆర్బీ నివేదికలో వెల్లడి

› 8

# సీఎంగా రేవంత్

## సీఎల్పీ నేతగా ఎంపిక చేసిన కాంగ్రెస్ అధిష్ఠానం

## రెండు రోజుల సందిగ్ధానికి తెర.. రేపు ప్రమాణం

- సీఎల్పీ నేత ఎంపికపై ఢిల్లీలో వరుస సమావేశాలు
- ఉత్తమ్, భట్టితో చర్చలు జరిపిన ఖర్గే, వేణుగోపాల్
- ఒప్పించి, వాళ్ల సమ్మతంలోనే రేవంత్ పేరు ప్రకటన
- మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయిన ఉత్తమ్
- అధిష్ఠానం నుంచి పిలుపు రావడంతో ఢిల్లీకి రేవంత్
- రాష్ట్ర మంత్రివర్గ కూర్పుపై చర్చించే అవకాశం
- ఖర్గే, సోనియా, రాహుల్‌కు కృతజ్ఞతలు: రేవంత్
- ప్రమాణస్వీకారానికి ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు
- ఉన్నతాధికారులతో సీఎస్ శాంతికుమారి సమీక్ష



హైదరాబాద్, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ): తెలంగాణ సీఎం ఎవరనేది తేలిపోయింది. ఎట్టకేలకు రెండురోజుల ఉత్కంఠకు తెరపడింది. తెలంగాణ కొత్త సీఎంగా రేవంత్‌రెడ్డిని ఎంపిక చేస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకొన్నది. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలంగాణ కాంగ్రెస్ సీఎల్పీ నేతగా రేవంత్‌రెడ్డి పేరును అధికారికంగా ప్రకటించారు. అంతకుముందు సీఎల్పీ నేత ఎంపికపై ఢిల్లీ వేదికగా కాంగ్రెస్‌లో వరుస పరిణామాలు చోటుచేసుకొన్నాయి. సీఎం రేసులో ఉన్న భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఉదయం హుటాహుటిన ఢిల్లీ వెళ్లారు. అక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో చర్చలు జరిపారు. అదే సమయంలో సోమవారం హైదరాబాద్‌లోని ఎల్లా హోటల్‌లో జరిగిన సీఎల్పీ సమావేశం వివరాలను, ఎమ్మెల్యేల అభిప్రాయాలపై నివేదికను డీకే శివకుమార్ అధిష్ఠానానికి అందించారు. భట్టి, ఉత్తమ్‌తో చర్చలు, నివేదికను పరిశీలించిన అధిష్ఠానం సీఎల్పీ నేతగా రేవంత్‌రెడ్డిని ఖరారు చేసింది. అదే సమయంలో ఉత్తమ్, భట్టి విక్రమార్కకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిసింది. దీంతో వారు కూడా సీఎంగా రేవంత్‌రెడ్డిని › 2వ పేజీలో

### వన్‌మ్యాన్ షో ఉండదు

> తెలంగాణలో సీనియర్లకు సముచిత గౌరవం ఉంటుంది. వారికి ఎలాంటి ఇబ్బంది ఉండబోదు. అదే సమయంలో పార్టీలో, ప్రభుత్వంలో వన్‌మ్యాన్ షో (ఏకచత్రాధిపత్యం) ఉండబోదు. కాంగ్రెస్ శాసనసభ్యుల అభిప్రాయాలపై డీకే శివకుమార్, ఠాక్రే నివేదిక ఇచ్చారు. దానిని పరిశీలించిన తర్వాతే అధిష్ఠానం నిర్ణయం ప్రకారమే సీఎల్పీ నేతగా రేవంత్ రెడ్డిని ఎంపిక చేశాం.
>
> *-ఢిల్లీలో మీడియా సమావేశంలో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్*



# మిగ్‌జాం కల్లోలం

## బాపట్ల వద్ద తీరం దాటిన తుఫాన్.. తెలంగాణలో నేడు, రేపు వర్షాలు



పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆరబోసిన ధాన్యాన్ని రాశిగా పోసి టార్పాలిన్ కప్పుతున్న రైతు

### అశ్వారావుపేటలో 96.8 మి.మీ. వర్షపాతం

- పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలర్ట్ జారీ
- పత్తి, మిర్చి, వరి తదితర పంటలకు నష్టం
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సీఎస్ ఆదేశం
- ఖమ్మం జిల్లాలో నేడు విద్యాసంస్థలకు సెలవు

**జలదిగ్బంధంలోనే చెన్నై**

**అమీర్‌ఖాన్‌ను రక్షించిన రెస్క్యూ టీం**

*మిగ్‌జాం తుఫాన్ మంగళవారం మధ్యాహ్నం బాపట్ల సమీపంలో తీరం దాటింది. ఇప్పటికే తమిళనాడులో జల విలయానికి కారణమైన తుఫాన్ ఏపీలోనూ బీభత్సం సృష్టించింది. వేలాది ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. అటు రాయలసీమ ప్రాంతంలోనూ, ఇటు తెలంగాణలోనూ మిగ్‌జాం తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు నమోదయ్యాయి. కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 96.8 మి.మీ వర్షం కురిసింది. నేడు, రేపు తెలంగాణలో వర్షాలు ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరించింది.*

› 8

# గులాబీ సైనికుడికి కన్నీటి వీడ్కోలు



సంపత్‌రెడ్డి కుటుంబసభ్యులను ఓదార్చుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## అశ్రునయనాల మధ్య సంపత్‌రెడ్డి అంతిమయాత్ర

## కుటుంబానికి బీఆర్‌ఎస్ అండగా ఉంటుంది: కేటీఆర్



- భౌతికకాయంపై గులాబీ జెండా కప్పి నివాళి
- కుటుంబ సభ్యులను ఓదార్చి.. భరోసా
- రాజవరంలో పాగాల అంత్యక్రియలు పూర్తి
- అన్నీ తామై నిలిచిన ఎమ్మెల్యేలు పల్లా, కడియం
- భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

జనగామ, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ): గుండెపోటుతో హఠాన్మరణం చెందిన బీఆర్‌ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డికి కుటుంబ సభ్యులు, బంధువులు, గులాబీ శ్రేణులు కన్నీటి వీడ్కోలు పలికారు. జనగామ జిల్లాలోని చిల్పూరు మండలం రాజవరంలో మంగళవారం సంపత్‌రెడ్డి భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించగా, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంలో రాజవరానికి చేరుకొన్న కేటీఆర్.. సంపత్‌రెడ్డి భౌతికకాయంపై పూలమాల వేసి, నివాళులర్పించారు. పాగాల కుటుంబసభ్యులను › 2వ పేజీలో



## దాదా X కోహ్లీ

- కెప్టెన్సీ విషయంలో రాజీనామా రచ్చ
- తాను తొలగించలేదన్న సౌరవ్ గంగూలీ
- ఇప్పటికే చాలాసార్లు స్పష్టత ఇచ్చానని 'దాదాగిరీ అన్‌లిమిటెడ్ షో'లో వ్యాఖ్య

› 10



# ఓట్లుగా మారని జనాదరణ

## కేసీఆర్ పాలనపై 67% తెలంగాణ ఓటర్ల సంతృప్తి

- అభ్యర్థులను బట్టే ఓటేశామన్న 38శాతం ప్రజలు
- ఎస్సీలు, ఆదివాసీలు, ముస్లింలు బీఆర్‌ఎస్ వైపే..
- సీఎంగా కేసీఆర్‌కు 36 ఏండ్ల పైబడినవారి మద్దతు
- పెద్దగా ఫలితాన్నివ్వని బీజేపీ 'బీసీ సీఎం', వర్గీకరణ
- తెలంగాణ ఎన్నికలపై 'ది హిందూ' ఆసక్తికర విశ్లేషణ

**బీఆర్‌ఎస్ పాలనలో విద్యుత్తు, తాగు, సాగు నీటి సరఫరా, రోడ్లు బాగుపడ్డాయని.. అనేక అంశాల్లో రాష్ట్రం మెరుగుపడిందని మెజార్టీ ప్రజలు పేర్కొన్నట్టు 'ది హిందూ' పత్రిక విశ్లేషించింది. వీరిలో 40-50% మంది బీఆర్‌ఎస్‌కు ఓటేశామని చెప్పగా.. 30-40% మంది కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు.**

| అంశం | మెరుగుపడిందని చెప్పినవారు (శాతం) | ఓటు ఏ పార్టీకి.. | | |
|---|---|---|---|---|
| | | బీఆర్‌ఎస్ | కాంగ్రెస్ | బీజేపీ |
| విద్యుత్తు సరఫరా | 88 | 39 | 38 | 14 |
| తాగునీటి సరఫరా | 80 | 41 | 39 | 12 |
| రోడ్ల పరిస్థితి | 65 | 45 | 35 | 12 |
| సాగునీటి వసతులు | 60 | 44 | 39 | 11 |
| ప్రభుత్వ దవాఖానలు | 52 | 48 | 33 | 12 |
| ప్రభుత్వ పాఠశాలలు | 42 | 52 | 30 | 11 |


హైదరాబాద్, డిసెంబర్ 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీకి, ముఖ్యమంత్రిగా కేసీఆర్‌కు ఆదరణ ఉన్నదని.. అయినా ఓటమి తప్పలేదని 'ది హిందూ' పత్రిక విశ్లేషించింది. ఎస్సీలు, ఆదివాసీలు, ముస్లింలు, కొన్ని అగ్రవర్ణ కులాలు, కొన్ని ఓబీసీ కులాల్లో కాంగ్రెస్‌తో పోల్చితే బీఆర్‌ఎస్‌కే మద్దతు ఎక్కువగా ఉన్నదని పేర్కొన్నది. కేంద్రంలోని బీజేపీ పాలనతో పోల్చితే బీఆర్‌ఎస్ పాలనకు ఓటేసినవారు రెట్టింపు సంఖ్యలో ఉన్నట్టు వెల్లడించింది. ఓటర్లలో 36 ఏండ్లకు పైబడినవారిలో ఎక్కువ మంది సీఎంగా కేసీఆర్ మరోసారి రావాలని కోరుకున్నారని, యువతలో మాత్రం సీఎంగా ఎక్కువమంది రేవంత్‌రెడ్డి కావాలన్నారని తెలిపింది. అంతిమంగా స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థిని చూసే ఓటు వేస్తామని ఎక్కువ మంది చెప్పినట్టు పేర్కొంది. ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించడంలో బీఆర్‌ఎస్ కన్నా కాంగ్రెస్ కాస్త ముందున్నట్టు తెలిపింది. చివరగా.. బీఆర్‌ఎస్‌కు ఆదరణ ఉన్నా ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు, బీజేపీ సైతం ఓటుబ్యాంకును చీల్చడంతో ప్రభావం కనిపించినట్టు › 2వ పేజీలో

## ఐదేండ్ల రైటాఫ్ ₹10.57 లక్షల కోట్లు

### బ్యాంకులు రద్దుచేసిన రుణపద్దు

- అందులో సగం భారీ పరిశ్రమలవే
- పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: గడిచిన ఐదు ఆర్థిక సంవత్సరాల్లో దేశీయ బ్యాంకులు రూ.10.57 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ చేశాయి. ఈ మేరకు మంగళవారం పార్లమెంట్‌కు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. కాగా, రైటాఫ్ చేసిన రుణాల్లో రూ.5.52 లక్షల కోట్లు భారీ పరిశ్రమలకు చెందినవేనని రాజ్యసభలో ఓ ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి భగవత్ కరద్ సమాధానమిచ్చారు. 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వివరాల ప్రకారం దేశంలోని › 6వ పేజీలో






# సురక్షిత నగరం హైదరాబాద్

- దేశంలోనే మూడో స్థానంలో భాగ్యనగరం
- తొలి రెండు స్థానాల్లో కోల్‌కతా, పుణె
- జాతీయ నేర గణాంకాల సంస్థ నివేదిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: తెలంగాణ రాజధాని హైదరాబాద్ సురక్షితమైన నగరంగా నిలిచింది. దేశంలోని ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో చాలా తక్కువగా నేరాలు నమోదవుతున్నట్టు జాతీయ నేర గణాంకాల సంస్థ(ఎన్సీఆర్బీ) వెల్లడించింది. ఈ మేరకు తాజాగా విడుదల చేసిన సురక్షిత నగరాల జాబితాలో హైదరాబాద్ దేశంలోనే మూడో స్థానంలో నిలిచింది. ఈ లిస్టులో పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా, మహారాష్ట్రలోని పుణె నగరాలు మొదటి, రెండు స్థానాల్లో నిలిచాయి. మహా నగరాల్లో ప్రతి లక్ష జనాభాకు జరుగుతున్న సగటు నేరాల సంఖ్య ఆధారంగా ఎన్సీఆర్బీ ఈ సురక్షిత నగరాల జాబితాను ప్రకటించింది. ఐపీసీ సెక్షన్లతో పాటు ప్రత్యేక, స్థానిక చట్టాల కింద నమోదైన నేరాలను ఇందులో పరిగణనలోకి తీసుకొన్నారు. ఈ గణాంకాల ప్రకారం 2022లో కోల్‌కతాలో ప్రతి లక్ష జనాభాకు › 8వ పేజీలో





